మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 16 జనవరి 2025 పేజీలు 8

# నేటి నుంచి ఉమామహేశ్వరుడి బ్రహ్మోత్సవాలు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మండల పరిధిలోగల రంగాపూర్ సమీపంలోని ఉమామహేశ్వరుడి నేటి నుండి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. 15న నుంచి ప్రభోత్సవం, పల్లకీ సేవ 16న పార్వతీ పరమేశ్వరుల కల్యాణం,18న కుంకుమార్చన, రుద్రాభిషేకం, హెూమం.19న ధ్వజారోహణం, త్రిశూల స్నానం తదితర పూజలు 16 నుంచి 22 వరకు పాపనాశనం వద్ద ఉత్తరాయణ పుణ్యకాల స్నానాలు, ప్రత్యేక పూజలు ఉంటాయని ఆలయ కార్యనిర్వహ ణాధికారి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పథకాలకు అర్హులను ఎంపిక చేయాలి

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం లబ్ధిదారులను ఎంపిక చేసే అర్హత ప్రమాణాలు, విధానాలను అధికారులకు కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులనే ఎంపిక చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, దేవ సహాయంలతో కలిసి బుధవారం సాయంత్రం కలెక్టరేట్ నుండి గూగుల్ మెట్ ద్వారా జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం లబ్ధిదారులను ఎంపిక చేసే అర్హత ప్రమాణాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న పథకాల మార్గదర్శకాలు, ప్రభుత్వ విధానాలను కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులు, ఎంపీడీవోలు, ఆర్డీవోలు తాహసిల్దార్లకు స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన రైతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతు భరోసా జాబితాలో చేర్చాలని, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన నిరుపేదలకు కేటాయించే లా జాబితా సిద్ధం చేయాలన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈనెల16వ తేదీ నుంచి ఈనెల 20వ తేదీ లోగా ప్రతి అధికారి క్షేత్రస్థాయిలోకి వెళ్లి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. రైతు భరోసా పథకానికి లబ్ధిదారులను గుర్తించాలన్నారు. భూ భారతి (ధరణి) పోర్టల్‌లో నమోదు చేసుకున్న సాగు భూమి విస్తీర్ణం ఆధారంగా, పట్టా సాగుకు యోగ్యం కాని భూములను పథకానికి పరిగణించరాదాన్నారు. ఇళ్లు లేదా కాలనీలుగా మారిన అన్నిరకాల భూములు, రియల్ ఎస్టేట్ లేఅవుట్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు వినియోగించే భూములు, గోడౌన్లు, మైనింగ్, ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న అన్ని రకాల భూములు, రాళ్లు, గుట్టలు లేని భూములు, సాగుకు అనుకూలమైన భూములను సాగుకు యోగ్యం కాని భూములుగా గుర్తించాలన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను కూడా ప్రభుత్వం ప్రకటించిందని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద నమోదై 2023-24లో కనీసం 20 రోజులు పనిచేసిన కూలీలు ఈ పథకానికి అర్హులు అవుతారని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో గుర్తించిన లబ్ధిదారుల ముసాయిదా జాబితాను గ్రామసభలో చదివి ఆమోదం పొందాల్సి ఉంటుందన్నారు.

***ఆహార భద్రత కార్డులు***

రేషన్‌కార్డులు లేని కుటుంబాల జాబితాను డోర్ టు డోర్ సర్వే ద్వారా క్రోడీకరించి క్షేత్రస్థాయి పరిశీలనకు మండల స్థాయిలో మండల పరిషత్ డెవలప్‌మెంట్ అధికారి (ఎంపీడీఓ), పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు బాధ్యత వహిస్తారని

మిగతా 2లో

## గోపాల్‌పేట పంప్ హౌస్ నుండి
# నిరంతరం తాగునీటి సరఫరా జరగాలి

**- 52 గ్రామాలకు తాగునీరు అందించే పంప్ హౌస్‌లో సిబ్బందినిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు**
**- ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** గోపాల్ పేట రేవల్లి మండలాలకు సంబంధించి 52 ఆవాస ప్రాంతాలకు తాగునీటి సరఫరా చేసే గోపాల్పేట పంప్ హౌస్‌ను మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరిశీలించారు గ్రామాలకు నిత్యం నీటి సరఫరా చేసేందుకు ఏర్పాటుచేసిన మోటార్లలో ఒక మోటర్ పనిచేయడం లేదని అందుకు సంబంధించి అదనపు మోటర్ లేకపోయినా అధికారులు ఉన్నట్లు చూపిస్తున్నారని మండల నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంప్ హౌస్ లోని సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు సమస్యను ఉన్నత స్థాయిలోని అధికారుల దృష్టికి తీసుకువెళ్లే వెంటనే అదనపు మోటర్ ను ఏర్పాటు చేసే విధంగా చూస్తామని ఆయన నాయకులకు హామీ ఇచ్చారు



# పండగపూట విషాదం..

**- ఆటో కారు ఢీకొని ఇద్దరు మృతి - ఇద్దరికీ తీవ్ర గాయాలు**

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఆటో కారు ఢీకొని ఇద్దరు మృతి చెందిన ఘటన కల్వకుర్తిలో చోటుచేసుకుంది. బుధవారం మండల పరిధిలోని తర్నికల్ గ్రామ సమీపంలో నాగర్ కర్నూల్ ప్రధాన రహదారిపై ఆటో కారు ఢీకొని ఆటోలో ప్రయాణిస్తున్న జోగు బంగారు (35) జోగు మహేష్ (35) అక్కడికక్కడే మృతి చెందారు, జోగు జంగమ్మ, శ్రీపతికి తీవ్ర గాయాలు అయ్యాయి, స్థానికలు తెలిపిన వివరాలు తోటపల్లి గ్రామానికి చెందిన జోగు బంగారు, జోగు మహేష్, తన తల్లి జంగమ్మ బ్యాంకు పని నిమిత్తం ఆటోలో కల్వకుర్తికి వచ్చి తమ పనులు ముగించుకొని తిరిగి పయనమై వెళ్తుండగా తర్నికల్ తురకలపల్లి పల్లి గేటు ప్రధాన రహదారి మధ్యలో నాగర్ కర్నూల్ నుండి కల్వకుర్తి వైపు వస్తున్న కారు డి కొట్టడంతో మృతి చెందినట్లు తెలిపారు, తీవ్రంగా గాయపడ్డ జంగమ్మ, శ్రీపతిని ప్రైవేటు వాహనంలో ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు, జోగు బంగారుకు భార్య, ఒక పాప, జోగు మహేష్ కు భార్య ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నట్లు తెలిపారు, ప్రమాదం జరిగి రెండు, మూడు గంటలైనా అంబులెన్స్ అందుబాటులో లేక మృతదేహాలు రోడ్డుపై ఉండడంతో ఎవరు పట్టించుకోవడం లేదని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు రోడ్డుపై ఆందోళన చేపట్టారు. పండగపూట తోటపల్లి గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి.



## పేద ప్రజలకు సొంత ఇంటి కల
# ఇందిరమ్మ ఇళ్లతో సాధ్యమవుతుంది

**- ఇందిరమ్మ ఇల్లు మోడల్ (నమూనా నిర్మాణానికి) శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో నందు ఇందిరమ్మ ఇల్లు మోడల్ నమూనా నిర్మాణానికి శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకి నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు ధరూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు (మోడల్) నమూనా నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపనకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజలకు ఇస్తామని చెప్పిన ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నమూనా మోడల్ నిర్మాణాన్ని తయారుచేసి ఐదు లక్షల రూపాయలలో ఒక హాలు, బెడ్ రూమ్ కిచెన్, నిర్మాణం చేసి నిర్మాణం చేసి పేద ప్రజలకు చేయించడం జరుగుతుంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయించడం జరిగింది. వీటిని భాగంగానే ఇందిరమ్మ ఇల్లు కొరకు నమోదు చేసుకున్న వారికి త్వరలోనే ప్రతి గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేసి వీటిలో అర్హులైన వారికి ఎంపిక చేసి మొదటి విడతలు వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరి కొంతమందికి కూడా ఇందులో మహిళలు మంజూరు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జి వేణుగోపాల మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకట రాములు, ఆలయం కమిటీ మాజీ ఛైర్మన్ సతీష్, జిల్లా సర్పంచులు మాజీ అధ్యక్షుడు మాజీద్, కౌన్సిలర్స్ మురళి, పూడూరు కృష్ణ, శ్రీను, సుధాకర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, మాజీ సర్పంచ్లు అశోక్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, విజయభాస్కర్ రెడ్డి, వీరన్న గౌడ్ శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ రాఘవేంద్ర రెడ్డి,దౌలన్న నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఉరుకుందు, డి.ఆర్ విజయ్,రామన్న, గోవిందు, కురుమన్న, ధర్మ నాయుడు,దౌలన్న, నాగేంద్ర యాదవ్, వెంకటన్న గౌడ్, ప్రవీణ్, కేశవరెడ్డి నరేందర్‌రెడ్డి, రఘు నాయుడు, కర్రెప్ప, వీరేష్, గాంధీ, సంజీవ్, రాజు, నాగార్జున, జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి, గృహనిర్మాణశాఖ అధికారులు, ఎంపీడీవోలు నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## పథకాలకు అర్హులను ఎంపిక చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఒక లక్ష యాభై వేల రూపాయలు సంవత్సరానికి ఆదాయం, పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల రూపాయలు సంవత్సరానికి ఆదాయం కలిగిన వారు మాత్రమే రేషన్ కార్డు పొందేందుకు అర్హులు అవుతారని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించే అధికారులు సిబ్బంది తప్పనిసరిగా ప్రభుత్వ ప్రమాణాలు మార్గదర్శకాలను అనుసరిస్తూ లబ్ధిదారుల ఎంపిక జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు లబ్ధిదారుల సర్వేను పూర్తిచేయాలని, ఏ ఒక్క శాఖలో విధులు నిర్వహిస్తున్న ఏ ఒక్క అధికారికి, సిబ్బందికి సెలవులు మంజూరు చేయడానికి వీలు లేదని, కలెక్టర్ అనుమతి లేనిదే ఏ ఒక్కరికి సెలవులు ఇవ్వరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామస్థాయికి పరిశీలనకు వచ్చినప్పుడు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో లేకుంటే సస్పెన్షన్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు అధికారులంతా క్షేత్రస్థాయిలో ఉంటూ ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ గూగుల్ మీట్ లో అన్ని శాఖల జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం - మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ నాయక్



**రాజాపూర్ మేజర్ న్యూస్, :** క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు విస్లావత్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రాజాపూర్ మండలం సింగమ్మగూడ గ్రామపంచాయతీలో క్రికెట్ టోర్నమెంట్ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఈ క్రికెట్ టోర్నమెంటులో విజేతలుగా నిలిచిన వారికి తాను మొదటి బహుమతిగా 10 వేల రూపాయలు , రెండవ బహుమతిగా 5 వేల రూపాయలు అందజేసినట్టు శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ నాయక్ ,రాఘవేందర్ నాయక్, సంతోష్ నాయక్, నారాయణ నాయక్, గ్రామ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గోనయో ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీకి విశేష స్పందన

### - గోనయో ఫౌండర్ ప్రశాంత్ చారి





**రాజాపూర్, మేజర్ న్యూస్:** సంక్రాంతి కళ అంతా ముగ్గులోనే దాగి ఉంటుందని.. సంక్రాంతి పండుగను ప్రతిబింబించేలా రంగురంగుల రంగ వల్లులను మహిళలు తీర్చిదిద్దారని గోనయో ఫౌండర్ ప్రశాంత్ చారి అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గోనయో ఆధ్వర్యంలో ముగ్గుల పోటీకి మహిళల నుంచి విశేష స్పందన లభించినట్లు ఆయన తెలిపారు. రాజాపూర్ మండలంలో మహిళామణులు వేసిన ముగ్గులు వాట్సాప్‌లో పంపిస్తే అందులో ముగ్గురిని ఎంపిక చేసి బహుమతులను ప్రధానం చేస్తామని ప్రకటించడంతో బుధవారం 70కి పైగా మహిళలు తమ తమ ఇంటి ముందు వేసిన ముగ్గులను వాట్సాప్ ద్వారా పంపించినట్లు ప్రశాంత్ తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో రాజాపూర్ మండలానికి చెందిన సురేఖ రెడ్డి, బైండ్ల లక్ష్మీదేవి, పల్లె రామ నర్సమ్మ, బోధజాణంపేట సావిత్రి, దొండ్లపల్లి గ్రామానికి చెందిన వడ్ల మమత, ముదిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పాలమాకుల శివాని నిలిచినట్టు తెలిపారు. ఒకటో బహుమతి, రెండవ బహుమతి, ఐదవ బహుమతిని గోనయో ఫౌండేషన్ తరపున అందజేసినట్లు ప్రశాంత్ పేర్కొన్నారు. మిగతా మూడు,నాలుగు బహుమతులను రాజాపూర్ మండల బిజెపి వైస్ ప్రెసిడెంట్ గంగాధర్ గౌడ్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా హిందు వాహిని ప్రచారక్ సూరిబాబు గౌడ్ ఏబీవీపీ నాయకులు హన్మగాళ్ల బాల్ రాజ్ , బజరంగ్ దళ్ రాజపూర్ మండల్ గోసం రక్షక్ రవీందర్,సాంబశివరావు బిజెపి కిసాన్ మోర్చా రాజాపూర్ మండల్ నెల్లి నరసింహులు, సతీష్,శివకుమార్,వడ్ల శేఖర్,పండ్ల రామయ్య,గణేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకులను సన్మానించిన మాజీ సర్పంచ్ వాకిటి సత్యం



**మదనపురం మేజర్ న్యూస్:** మదనపురం మండలం అజ్జకొల్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ముగ్గురు యువకులను మరియు వారి తల్లిదండ్రులను గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు వాకిటి సత్యం నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారిలోవంశీ, శివ సాగర్, ప్రవీణ్ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు, కష్టపడి చదివి ఉద్యోగం సాధించి తమ తల్లి దండ్రులకు, గ్రామానికి మంచి పేరు తెచ్చినందుకు వారిని అభినదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, డీలర్ నరసింహులు, రాములు గౌడ్ పరశురాం రెడ్డి, నిమ్మకాయల కృష్ణయ్య, బ్రహ్మయ్య చారి, బాలకృష్ణారెడ్డి, యాదయ్య చారి, గుగ్గిల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లయ్య ఉత్సవాలు : భక్తులకు అన్నదానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని 14వ వార్డు కుమ్మరీ వాడలో వెలసిన మల్లన్న స్వామి ఆలయంలో భక్తులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి సందర్భంగా స్వామివారి పల్లకి సేవ,ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు స్వామి వారి నీ దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల సందర్భంగా వార్డు కౌన్సిలర్ సిద్ది విశాలాక్షి,బిజెపి జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,డాక్టర్ అర్చన కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు అశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకునీ సేవించారు.

## లోకిరేవులో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని లోకిరేవు గ్రామంలో వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించగా, ప్రథమ బహుమతి శానమోని వినోద్ కుమార్ యాదవ్(విన్నర్ టీం)కు, జి.వెంకటేష్ ఫస్ట్ ప్రైస్ 3000 రూపాయలు అందించగా,ద్వితీయ బహుమతి సందీప్(రన్నర్స్ టీం)కు,చింతకింది సురేందర్ గౌడ్ 2000 రూపాయలు నగదు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండేటి యాదయ్య,కోమటి రవి,అంజి,కొత్త శ్రీనివాస్,రమేష్,జి.లింగం,మరికంటి ఈశ్వయ యువకులు క్రీడాప్రేమికులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు మనలో చిత్తశుద్ధి.. నైపుణ్యాన్ని పెంచుతాయి



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** రాజాపూర్ ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులు అందజేసిన యువ నాయకులు క్రీడల పోటీలు మన శారీరక శ్రమ, చిత్తశుద్ధి, నైపుణ్యాన్ని పెంపొందించడంతోపాటు వినోదాన్ని ఇస్తాయని పలువురు యువ నాయకులు పేర్కొన్నారు. మంగళ, బుధవారాల్లో రాజాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన రాజాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన జట్లకు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏఎంసి డైరెక్టర్ వనపర్తి రమణ, పార్టీ గ్రామ అధ్యక్షుడు గోనెల రమేష్, శ్రీధర్ రెడ్డి 10,000 రూపాయల నగదు బహుమతిని అందజేసినట్లు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగలి వెంకటేష్ రెండవ బహుమతిగా ఐదువేల రూపాయల నగదు అందజేశారు. మరియు ఈ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన వనపర్తి గోపాల్, యాదమ్మల జ్ఞాపకార్థం వారి అల్లుడు ఢిల్లీ పోలీస్ ఏఎస్ఐ జ్యోతి, గోవర్ధన్ మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ క్రీడలకు ఎంతో ఆదరణ ఉందని, మారుమూల పల్లెల్లో సైతం యువకులు, క్రీడాకారులు క్రికెట్ను ఆడేందుకు ఇష్టపడతారని చెప్పారు. గ్రామీణ క్రీడాకారులు క్రీడల పోటీలలో ఉత్తమ ప్రతిభను చూపుతూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజపూర్ మండల మాజీ అధ్యక్షులు కావలి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు విక్రమ్ రెడ్డి, క్రీడాకారులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమందడి అంబేద్కర్ కాలనీలో ముగ్గుల పోటీలు





**పెద్దమందడి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు చేశారు. ముగ్గులు వేయడం చాలా గ్రామాల్లో ఒక సామూహిక కార్యక్రమం, అన్ని వయసుల మహిళలు, పిల్లలు కలిసి వీధుల్లో అద్భుతమైన ముగ్గులు వేశారు. ఈ ముగ్గులు సమాజంలోని ఏకత్వాన్ని, సామరస్యాన్ని ప్రతిబింబిస్తాయని వక్తలు కొనియాడారు సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఈ ముగ్గుల పోటీలను నిర్వహిం చామని రైజింగ్ హాండ్స్ సొసైటీ టీమ్ సభ్యులు అన్నారు బహుమతుల ప్రధానం మొదటి బహుమతి రెండు తులాల వెండి రెండవ బహుమతి ఒక తులం వెండి మూడవ బహుమతి 516 రూపాయలను 2. 3వ బహుమతి 516 రూపాయలను స్పెషల్ ప్రైజ్ 516 రూపాయలను అందించడం జరిగింది. గ్రామ ప్రజలు, యువకులు, పెద్దలు, మహిళలు పాల్గొని ముగ్గుల పోటీలను విజయవంతం చేశారు.

## మూడు రోజులుగా కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ - మద్దిగట్ల వర్సెస్ పెద్దమందడి పవన్ లెవెన్ టీంలు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న పవన్ స్మారక.. క్రికెట్ టోర్నమెంట్‌లో పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన సీనియర్ క్రికెట్ ఆటగాళ టోర్నమెంట్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్దమందడి కి చెందిన తన్వీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఈ క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి బుధవారం ఎంతో ఉత్సాహంగా చాలా రోజుల తర్వాత సీనియర్ క్రికెట్ క్రీడాకారులు పెద్దమందడి పవన్ లెవెన్ ఏ టీం మద్దిగట్ల ఏటీంలు ఈ మ్యాచ్లో సీనియర్ ఆటగాళ్లు పోటీపడ్డాయి ఏ రాధాకృష్ణ సేనాపతి ఎస్ వెంకటేష్ వి.వేణు గోపాల్ ఎస్.రాఘవేంద్ర కొత్త రాజ్ కుమార్ రమేష్ సుదర్శన్ గోపాలకృష్ణ తదితరులుఆటలు పాల్గొన్నారు. ఫోర్ మరియు సిక్స్ లు కొట్టిన క్రీడాకారులకు ప్రైజ్ మనీ ప్రకటించడంతో సీనియర్ క్రికెటర్లు ఫోర్ మరియు సిక్స్‌లు కోట్టేందుకు ఉత్సాహం కనబరిచారు.

## ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్** బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భావి ప్రధాని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ కుమారి మాయావతి 69వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పాలెం వెంకటయ్య మాట్లాడారు. జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, జిల్లా మాజీ అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు ముదిరాజ్, అసెంబ్లీ అధ్యక్షులు గువ్వల తిరుపతి, అసెంబ్లీ నాయకులు దేవర కృష్ణయ్య ముదిరాజ్, మక్తల్ మండల అధ్యక్షులు పరశురాం, మాగనూరు మండల అధ్యక్షులు నేరేటి మల్లికార్జున్, లక్ష్మణ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కేశవరావుపల్లిలో ప్రీమియర్ లీగ్ సీజన్ 4



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పండుగ సాయన్న ప్రీమియర్ లీగ్ సీజన్ 4''ను కేశవరావుపల్లీ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ టోర్నమెంట్లో మొదటి విజేతగా తెలంగాణ టైగర్స్ కైవసం చేసుకోగా,రెండో విజేతగా పండుగ సాయన్న టీం నిలిచింది.మొదటి రెండవ బహుమతి ట్రోఫీలను శ్రీనివాస్ యాదవ్ అందించగా.ప్రథమ బహుమతికి నగదు రూపాయలను ఎండి షబ్బీర్ అందించగా,ద్వితీయ బహుమతికి నగదు రూపాయలను మెరుగు కేశవులు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,పాపయ్య,మాధవ్, వెంకటేష్,పండుగ యాదయ్య, మోసీన్, బి.యాదయ్య, తలారి రవి,ఎం.యాదయ్య,తలారి రాజు గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత : ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ తాండలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో గుడిసె దగ్ధమైంది. బుధవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి తర్నికల్ తండాను సందర్శించి 20వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఇటీవలే మృతి చెందిన మూడవత్ మంగ కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, అదేవిధంగా రాత్లావత్ దేవి కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల నగదును అందజేశారు, ఆపదలో ఉన్న పేదలకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ ఆదుకుంటున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆశాదీప్ రెడ్డి తెలిపారు, కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండు గౌడు, ఎన్ ఎస్ యు ఐ మండల ప్రెసిడెంట్ అరవింద్ గౌడ్, తర్నికల్ గ్రామ ముధిరాజ్ సంఘం అధ్యక్షులు గొడుగు భాల్ చందర్,తర్నికల్ తాండ కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్, సంతోష్, రాజా, చంద్రూ, రాజా, శేఖర్, దీప్ల, లక్ పతీ, గోపాల్, గణేష్, రమేష్, శివ, రాజేందర్ తదితరులు ఉన్నారు.

## గొంగల ఈశ్వర్‌ను సన్మానించిన జిల్లా అధ్యక్షుడు



**అలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ మండల బిజెపి అధ్యక్షుని గా ఎంపికైన గొంగల ఈశ్వర్ ను జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆయనను శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. అలంపూర్‌లో ఏర్పాటుచేసిన నూతన మండల కమిటీ సన్మాన కార్య క్రమంలో పాల్గొని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ,అలంపూర్ మండలంలో బిజెపిని బలోపేతం చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయం కొరకు నూతన మండల అధ్యక్షుడు తో పాటు నూతన కమిటీ సభ్యులు కూడా కష్టపడి పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ముందుకు దూసుకు వెళ్ళాలని ఆయా గ్రామాలలో ఉన్న బిజెపి కార్యకర్తలకు ఏ కష్టాలు వచ్చినా అన్ని విధాల నేను అండగా ఉంటానని అలాగే నూతనంగా ఎంపికైన బిజెపి మండల కమిటీ వారు కూడా ఎప్పటికప్పుడు గ్రామాలలో కార్యకర్తల సమస్యలు తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి ముందుండాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల తరఫునుండి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అన్నారు. ప్రతికార్యకర్త ప్రజలకొరకు పనిచేయాలని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సవాయిగూడెంలో సంక్రాంతి సంబరాలు

### - మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దేగ మహేశ్వర్ రెడ్డి



**వనపర్తి రూరల్ మెజర్‌న్యూస్:** జిల్లా వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలో శ్రీ రామాలయం దగ్గర సంక్రాంతి పండుగ సందర్భంగా క్యారం బోర్డు ఆటను నిర్వహించడం జరిగింది ఈ ఆటను గంధం దినేష్ కుమార్ ఆర్గనైజింగ్ చేసి క్యారం బోర్డు ఆటను ఆడిపించడం జరిగింది ఆటలో మొదటి విజేతలుగా గంధం లక్ష్మీకాంత్ గంధం ఆంజనేయులు గెలుపొందారు.. రెండవ విజేతలుగా మన్నెపు రాజు గంధం శివ గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ దేగ మహేశ్వర్ రెడ్డి వచ్చి విజేతలకు మెమొంటోలు మరియు నగదు అందజేశారు మొదటి బహుమతి 3000 రూపాయలు రెండవ బహుమతి 1500 రూపాయలు అందజేయడం జరిగింది అనంతరం గెలు పు ఓటములు సహజమేనని ఈ ఆటలు అందరూ కలిసి ఆడటంవలన ఐక్యత ఏర్పడుతుందని అన్నారు. మోహనరెడ్డి. రమేష్. రామకృష్ణ. వంశీరెడ్డి. శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# పెద్దమందడిలో ఉత్సాహంగా ఎద్దుల బండ్ల పోటీలు

### - పార్టీలకు అతీతంగా కలిసిపోయిన రాజకీయ నేతలు - రైతులకు నగదు ప్రోత్సాహకాలను అందజేసిన నాయకులు



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎద్దుల బండ్ల పోటీలు ఘనంగా నిర్వహించారు ఎద్దుల బండ్ల పోటీల ఉత్సవాలకు గ్రామంలోని కాంగ్రెస్ బీఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కలిసి రావడంతో మండల కేంద్రంలో సందడి నెలకొంది అన్ని రాజకీయ పార్టీల నాయకుల ఆత్మీయ పలకరింపుతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు గ్రామంతో పాటు సమీపతండాల్లోని రైతులు తమ ఎద్దుల బండ్లను అలంకరించుకొని ఈ పోటీల్లో పాల్గొన్నారు. రైతుల ఎడ్లబండ్లకు ప్రథమ బహుమతి ని సింగిల్ విండో అధ్యక్షులు పి విష్ణువర్ధన్ రెడ్డి రెండవ బహుమతి పల్లె సత్యనారాయణ సాగర్ మూడవ బహుమతి గొల్ల పుల్లన్న యాదవ్ అందించారు.. రైతులను ఉత్సాహపరుస్తూ గ్రామంలో పెద్దలందరూ సంక్రాంతి పండుగ సంబరాలను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మీట్య తాండ గ్రామ ప్రజలకు బహుమతులు శ్యాంసుందర్ రెడ్డి 500 రూపాయలు మొదటి బహుమతిగా ఇచ్చారు రెండో బహుమతి మద్దిగట్ల కిషోర్ ఇచ్చారు గ్రామ యువకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి డైరెక్టర్ నరేష్ కుమార్ సేనాపతి ప్రవీణ్ కుమార్ రెడ్డి సురప్రభాకర్ మాజీ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు నాగభూషణ్ పురుషోత్తం రెడ్డి రాఘవేందర్ ఈ మహేష్ కురుమూర్తి ఎన్ కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

## ఉట్కూర్ యాదవ సంఘం ఎన్నిక : హాజరైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాజీ సర్పంచ్ గొల్ల చిన్నయ్య గృహంలో బుధవారం అఖిల భారత యాదవ మహాసభ మండల స్థాయి కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగినది ఇట్టి సమావేశానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్ ముఖ్యఅతిథిగా,పాల్గొన్నారు అదేవిధంగా యాదవ న్యాయవాదుల సంఘం జిల్లా కన్వీనర్ పి నర్సింలు యాదవ్, రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ రెవెన్యూ ఎన్ కేశవులు యాదవ్, యాదవ యువసేన జిల్లా బాధ్యులు చెన్నకేశవులు యాదవ్‌లు అతిథులుగా పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సమ వేశాన్ని ఉద్దేశించి రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి పల్లెలో ప్రతి గొల్లవాని ఇంట్లో మన సంఘాన్ని చేర్పించాలని సంఘం అంటే సమస్యల సాధనకు ఆయుధంగా వాడుకోవాలని కులంలోని బడుగు బలహీన కుటుంబాలకు ప్రభుత్వ పథకాలను అందించడంలో వారి చేతి ఊతకరగా సంఘ కార్యకర్తలు మారి సమస్యలను పరిష్కరించాలని పాల్గొన్న కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కలియుగంలో సంఘటనమే శక్తి అని అందరిని కలిపి ఉంచడమే మన పని అని, దాని కోసం మనమందరము కొంత సమయాన్ని కేటాయించి మహాసభ ను మరింత పటిష్టం చేయాలని. మన కులస్తులు మన యొక్క కులవృత్తిని కొనసాగిస్తూనే చదువుల్లో మరింతగా రాణించే ఉద్యోగాలను కున్నంగా వచ్చే రాజకీయాల ఎన్నికల్లో సీట్లను సాధించి రాజకీయ అధికారాన్ని పల్లెల్లో సాధించాలని పిలుపునిచ్చారు. మనమందరము సంఘటితంగా ఉంటేనే పార్టీలు మనల్ని గుర్తించి స్థానిక ఎన్నికలలో సీట్లు కేటాయించే అవకాశం ఉంటుందని మన అంతిమ లక్ష్యం రాజకీయ అధికారమే ఉండాలని దానికి అనుగుణంగా మనమందరము పావులు కలపాలని పిలుపునిచ్చారు. తదుపరి జరిగిన సంస్థ గత ఎన్నికల్లో ఉట్కూరు మండలానికి గాను ఉటుకూరు పులిమామిడి చిన్న పొరలు చెందిన కొందరిని మండల కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నుకొని ఈ క్రింది విధంగా ప్రకటించారు. మండల గౌరవాధ్యక్షులుగా గొల్ల విజయ్ కుమార్ యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా గొల్ల వెంకట యాదవ్ గ రావుల ఆనంద్ ప్రధాన కార్యదర్శిగా గిర్ని యశ్వంత్ యాదవ్ కోశాధికారిగా దివాకర్ ముగ్గురు ఉపాధ్యక్షులను ముగ్గురు కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన కమిటీ సభ్యులను సన్మానించారు

## క్రీడాకారులు క్రీడలలో రాణించి గ్రామానికి పేరు తీసుకురావాలి

### - జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు ఆలుగడ్డ కాంత్ కుమార్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రతి క్రీడాకారుడు క్రీడలలో రాణించి గ్రామానికి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు ఆలుగడ్డ కాంత్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని జాజాపురంలో కొనసాగుతున్న జి పి ఎల్ క్రికెట్ పోటీలను ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గత ఐదు సంవత్సరాల నుండి జీపీఎల్ క్రికెట్ పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు అంతే కాకుండా ప్రతి క్రీడాకారుడు ఆత్మవిశ్వాసంతో స్నేహపూర్వకంగా పోటీలలో పాల్గొని విజయం సాధించాలని ఆయన కోరారు గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి క్రీడలు ఏర్పాటు చేయడం తో ఆయన నిర్వాహకులకు అభినందించారు. అదేవిధంగా బుధవారం జరిగిన క్రికెట్ పోటీలలో ఆయన టాస్ వేసి క్రీడాకారులకు పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జే పీ ఎల్ క్రికెట్ నిర్వాహకులు ఆలుగడ్డ రవికుమార్ వై వెంకటేష్ కే లక్ష్మణ్ పి హరీష్ గౌడ్ పి శివకుమార్ గౌడ్ లతోపాటు క్రీడాకారులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాయావతి 69వ జన్మదిన వేడుకలు



**ధన్వాడ మేజర్ న్యూస్:** బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు%ం% ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహన్ కుమారి మాయావతి 69వ జన్మదిన వేడుకలు నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దన్వాడలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాతంగి అశోక్ హాజరై పార్టీ నాయకులూ కార్యకర్తలకు స్వీట్లతో వేడుకలు చేసుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించడం మరియు దానిని అమలు చేయడం కోసం తన జీవిత సమస్తాన్ని ధారబోసిన బహుజన యోధుడు మాన్యవర్ కాన్షిరాం మార్గంలో, ఆయనలాగే తన సమస్తాన్ని బహుజన సమాజం కోసం ధారబోసి బహుజన ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న బి.ఎస్.పి జాతీయ అధ్యక్షురాలు బెహన్ జీ కుమారి మాయావతి అనారు. మండల అధ్యక్షులు కావాలి రవి యాదవ్,మండల కో ఆర్డినేటర్ గుర్రం రాజు, నియోజకవర్గ నాయకులు అరవింద్, మైనారిటీ కన్వీనర్ సయ్యద్ మహమూద్, మండల కోశాధికారి జడల బాల్ రాజ్,సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్,బీఎస్పీ నాయకులు తిరుమలేష్,అజయ్ కుమార్,గోపి నాయక్, వెంకటేష్, తిరుపతి, రామాంజనేయులు, వెంకటయ్య,బాల్ రాజ్ పాల్గొన్నారు.

## కొండన్న ఆశయాలు కొనసాగించాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్** తన తుది శ్వాస వరకు కార్మిక, కర్షక, ప్రజల పక్షాల నిలబడి పోరాడిన కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ కొండన్న అని ఆయన ఆశయాలు కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దాసర్ దొడ్డి గ్రామంలో అనారోగ్యంతో సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొండన్న మంగళవారం చనిపోయారు. బుధవారం కామ్రేడ్ కొండన్న భౌతిక కాయం సందర్శించి నివాళులర్పించారు. కొండన్న తన జీవితం సర్వం ప్రజల కోసం దార పోసి పనిచేసిన త్యాగశీలి అని అన్నారు. దోపిడి రాజ్యం నశించాలని కార్మిక ,కర్షక రాజ్యం సోషలిజం వర్ధిల్లాలని కలలుగన్న కమ్యూనిస్టు కామ్రేడ్ కొండన్న అనీ కొనియాడారు. మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థి ఉద్యమాల నుంచే కమ్యూనిస్టు విద్యార్థి సంఘాలకు ఆకర్షితులై విద్యార్తి,యువకులను చైతన్య పరచారని గుర్తు చేశారు. నేడు జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి పనిచేస్తూ కార్మిక ప్రజాక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తూ ఉన్న సమయంలోనే అనారోగ్యానికి గురై మరణించడం చాలా బాధాకరమని అన్నారు. కామ్రేడ్ కొండన్న భౌతికకాయానికి నివాళులు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గోపాల్,బలరాం, పుంజానూర్ ఆంజనేయులు, మంజులయ్య గౌడ్, సిపిఎం జిల్లా నాయకులు భరత్ కుమార్, మహేష్ కుమార్ గౌడ్,బాలప్ప, గోవిందరాజ్, జిల్లా నాయకులు మహేందర్ తదితరులు ఉన్నారు

## శివపార్వతుల కళ్యాణ మహెూత్సవానికి సిద్ధమైన భోగ మహేశ్వరం



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మండల పరిధి లోని శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రం వివో బాగాన ఉన్న భోగ మహేశ్వరంలో గురువారం తెల్లవారుజా మున నిర్వహించే శివపార్వతుల కళ్యాణ మహెూత్సవానికి భోగ మహే శ్వరం సిద్ధమైంది. అధికారులు కళ్యాణ మహెూత్సవానికి అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. భోగ మహేశ్వర ఆలయ ప్రాంగణంలో వేలాది మంది భక్తులు తరలివచ్చి శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం తిలకించేం దుకు ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.

## ఫుట్ బాల్ పోటీలలో రాష్ట్ర స్థాయిలో విస్డం విద్యార్థిని



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని విస్డం స్కూల్ 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని కె, అక్షర రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలలో రాణించి ఛాంపియన్ గా నిలిచింది. అదిలాబాద్ జిల్లా మంచిర్యాలలో జరిగిన ఖేలో ఇండియా ఫుట్ బాల్ లీగ్ అండర్ -13 విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్ గా నిలిచింది. దీంతో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా ఎంపికయింది. అక్షరకు ఛాంపియన్ ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**లింగాల, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగను లింగాల మండలంలోని ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకుంటున్నారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ఉట్టిపడేలా మహిళలు, యువతులు వివిధ రంగులతో అందంగా సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ వేసిన రంగవల్లికలు అందరిని ఆకట్టుకున్నాయి. సాయంత్రం శ్రీ కోదండరామ స్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాల చుట్టూ రైతులు తమ ఎద్దుల బండ్లను ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయాల ప్రకారం ఐదు మార్లు తిప్పడం జరిగింది. బండ్లలో పిల్లలు,మహిళలు కూర్చొని దేవునిపై నినాదాలు ఇస్తూ ఎంతో ఉత్సాహంగా దేవాలయం చుట్టూ తిరిగారు. ముఖ్యంగా ఎద్దులపై రంగురంగుల బట్టలు వేయడంతో పాటు కాళ్లకు గజ్జెలు, మెడకు మువ్వలు, గంటలు వేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు.



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు తమ బంధువులు ,కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కలిసి ఆటపాటలతో సందడి చేశారు . మంగళవారం తెల్లవారుజామున మహిళలు తమ ఇళ్ళ ముందు కల్లాపి చల్లి రంగవల్లిలు వేసి గొబ్బెమ్మలు పెట్టి సరదాగా గడిపారు. సంక్రాంతి వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** నల్లమల ప్రాంతమైన అచ్చంపేట నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మంగళ, బుధవారాలలో సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు తమ బంధువులు కుటుంబ సభ్యులతో కలిసి ఆటపాటలతో సందడి చేస్తూ ఉదయం సంక్రాంతి ముగ్గులు వేసి సరదాగా గడిపారు. కొన్ని ప్రాంతాల్లో ఎడ్ల పందేలు, బండి లాగుడు పోటీలు నిర్వహించారు. సంక్రాంతి వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.



**వంగూరు మేజర్‌న్యూస్.** మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు మంగళ బుధవారాలలో సంక్రాంతి పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు యువతులు వివిధ రంగులతో అందంగా సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ వేసిన రంగవల్లికలు అందరిని ఆకట్టుకున్నాయి. సంక్రాంతి వేడుకలను కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులతో ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలలో ఆటల పోటీలు దేవాలయాల చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన ఎద్దులతో బండలాగుడు పోటీలను నిర్వహించడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

## రంగాపూర్‌లో నిర్వహించిన వృషభ రాజుల బల ప్రదర్శన పోటీలు



**వంగూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని రంగాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం రావి చెట్టు దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి వృషభ రాజుల బల ప్రదర్శన పోటీలను నిర్వహించడం జరిగింది. పోటీలలో పాల్గొన్న విజేతలకు దాతల సహకారంతో నిర్వాహకులు బహుమతులను అందజేశారు. రంగాపూర్ గ్రామానికి చెందిన క్యామ మల్లయ్య మొదటి బహుమతి 30 వేల రూపాయలు అల్లే శేఖర్ రెండవ బహుమతి 20వేల రూపాయలు ఒరే శ్రీనివాసులు మూడవ బహుమతి పదివేల రూపాయలు ప్రకటించారు. ఈ పోటీలలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు బలమైన శరీర దారుఢ్యం గల తమ ఎద్దుల జంటలను పోటీలలో నిలపగా మొదటి బహుమతిని రంగాపూర్ గ్రామానికి చెందిన ఆర్ జె ఆర్ ఎస్ బుల్స్ రెండవ బహుమతిని రంగాపూర్ గ్రామానికి గ్రామానికి చెందిన చెన్న ఎల్ల స్వామి మూడవ బహుమతిని పోతారెడ్డి పల్లి గ్రామానికి చెందిన రామస్వామి నగదు బహుమతులను అందుకున్నారు. వృషభ రాజుల బండలాగుడు పోటీలను తిలకించడానికి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఆనంద్ రెడ్డి నరసింహారెడ్డి శరత్ సాయి రామస్వామి వివిధ గ్రామాల రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జంగిడిపురంలో ఘనంగా మకర సంక్రాంతి వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధికార ప్రతినిధి. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని 30వ వార్డ్ జంగిడిపురం అసోసియేషన్ ఆధ్వర్యములో సంక్రాంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్. 30వ కౌన్సిలర్ వాకిటి.శ్రీధర్ పాల్గొన్నారు.. కాలని వాసులు అందరూ కలసి సామూహికంగా పాలను పొంగించారు సాంప్రదాయబద్ధంగా అందరూ కలసి పుల్గం వండి అందరికీ ప్రసాదంగా అందించారు ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ కాలని వాసులందరూ కలసి మెలిసి జీవిస్తూ ఒకరి కష్ట సుఖాల్లో ఒకరు పాలు పంచుకుంటూ అందరికీ ఆదర్శంగా ఉండాలని కోరారు సమాజములో ఉన్న రుగ్మతలు, ఈర్ష్య ద్వేషాలు తొలిగి నూతన ఉత్సాహం నిండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో అస్తాయిశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతుణ్ణి వేడుకున్నారు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం లో కురుమన్న రఘునాథ్ రెడ్డి మద్దిలేటి సతీష్ యాదవ్ సుధాకర్ మధుసూదన్ రావు శ్రీరామ్ రెడ్డి తిరుపాజీ తిరుపతయ్య నరసింహ సూర్యశేఖర్ రెడ్డి శ్రీనివాసులు శెట్టి పాపిరెడ్డి వెంకట్రామ్ రెడ్డి భాస్కర్ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డి చంద్రమౌళి మహిళలు అనురాధ సుమిత్రమ్మ లక్ష్మి శాంతమ్మ నాగలక్ష్మి వరలక్ష్మి ఆనందమ్మ వెంకటేశ్వరమ్మ వైస్ ఎంపీపీ లక్ష్మి అలివేలమ్మ మన్నెమ్మ నాగేంద్రామ్మ పాల్గొన్నారు

## పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయ ఆవరణలో పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో 35 మంది పద్మశాలి మహిళలు పాల్గొని ముగ్గులు వేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ సతీమణి సీబీఎం ట్రస్టు చైర్మన్ చిక్కుడు అనురాధ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పారిజాతం, శారద న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతు సంక్రాంతి పండుగ సందర్భంగా గత 15 సంవత్సరాలుగా మహిళ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి పొందిన దాసు శైలజకి, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బహుమతి ప్రధానం చేశారు. అలాగే ద్వితీయ బహుమతి గుజ్జరి రేవతికి,శివాలయ కమిటీ , మూడవ బహుమతి వనం కవితకి, గుజ్జరి వజ్రమ్మ నాలుగవ బహుమతి, భీమనపల్లి కవితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శైలజ రెడ్డి, కౌన్సిలర్ సునీత రెడ్డి, పద్మశాలి మహిళ సంఘం అధ్యక్షురాలు దాసుపత్రి శకుంతల, గుర్రం హైమావతి, కోట కిషోర్, ధనరాజ్, రాములు, గంజి నిర్మల, కోట ప్రశాంతి, ఇమ్మడి రాజేశ్వరి, కుకుడాల నారాయణమ్మ, దాసు జంగమ్మ, క్యామ తిరుపతమ్మ, వర్కాల బాలకిష్టమ్మలు పాల్గొన్నారు

## కబడ్డీ పోటీలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మకరసంక్రాంతి పండుగ సందర్భంగా మండలపరిధిలోని కాకర్లపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వీరాంజనేయులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మొయినొద్దీన్‌ల ఆధ్వర్యంలో కాకర్లపహాడ్ గ్రామ యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహించగా, దాదాపు 100మంది యువకులకు7గ్రూప్ కబడ్డీ టీమ్ కబడి పోటీలో పాల్గొనగా ప్రథమ స్థానంలో(విన్నర్స్ గ్రూప్)గా నిలచిన జట్టుకు చంద్రకాంత్ నగదు బహుమతి అందించగా,ద్వితీయ స్థానంలో(రన్నర్స్ గ్రూప్)జట్టుకు నరేష్ నగదు బహుమతి ఇవ్వడం జరిగింది. ఈ కబడ్డీ టోర్నమెంట్ కార్యక్రమంలో కబడ్డీ పోటీలు నిర్వహించడానికి విచ్చేసిన బోయపల్లి ఆనంద చారీ,పిడి,పిఆర్టియు టీఎస్ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్ న్యాయనిర్నేతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పెంటయ్య,మాజీ సింగల్ విండో డైరెక్టర్ నర్సింలు,మైసమ్మ డైరెక్టర్ మల్లేష్,పాశం రామస్వామి, బొప్పటి రవి, బండెక్కి రవి, మాజీ విద్యాకామిటి చైర్మన్ గోపాల్, అశోక్ గ్రామ యువత క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నరు.

## కార్మికుల సంక్షేమం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ కృషి

- భూమిలేని వ్యవసాయ కూలీలకు" ఆత్మీయ భరోసా" కింద ఏడాదికి రూ : 12,000 అందజేస్తున్నాం
- "ప్రజా భవన్"లో ఏఐటియుసి 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కార్మికుల సంక్షేమం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఏఐటీయూసీ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఏఐటియుసి కార్మిక చట్టాల కోసం ఎన్నో పోరాటాలు చేస్తోందన్నారు. కర్షకులు, కార్మికులు సంపద సృష్టిస్తారని, వారిని ఆదుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ చేశామని జనవరి 26 నుంచి రైతు భరోసా నిధులు వారి ఖాతాలో జమ చేస్తామన్నారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు(కూలీలు) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ. 12000 ఇచ్చే కార్యక్రమం జనవరి 26 నుంచే ఇవ్వనున్నామన్నారు. కార్మికులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఏఐటీయూసీ నేతలకు స్వీట్లు పంపిణీ చేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి శ్రీహరి, ఉపాధ్యక్షుడు కే శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి మోష, ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, గౌరవ అధ్యక్షుడు భరత్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, 2వ ఏఎన్ఎంల అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, లక్ష్మి, భాస్కర్,సి.ఎన్ శెట్టి, లక్ష్మీనారాయణ, శివ, బాలరాజు, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ వనపర్తి ఏరియా ఆసుపత్రి జిల్లా అధ్యక్షుడు శ్రీను, నరసింహ, మెడికల్ కాలేజ్ అధ్యక్షుడు వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## టాటా బండి ఢీకొని వ్యక్తి మృతి, మృతుని కొడుకు ఫిర్యాదుతో కేసు నమోదు : ఎస్సై మాధవరెడ్డి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** టాటా బండి ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. బుధవారం ఎస్సై తెలిపిన వివరాలు కల్వకుర్తి పట్టణం తిలక్ నగర్ కు చెందిన వీరమల్ల చంద్రయ్య మంగళవారం రాత్రి హైదరాబాద్ చౌరస్తా నుండి స్కూటీపై వెళ్తుండగా జడ్చర్ల వైపు నుండి అతివేగంతో కూరగాయల టాటా బండి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చేర్పించగా మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు, మృతుని కొడుకు వీరమల్ల రాఘవేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాదిరెడ్డి పేర్కొన్నారు.

## ఉచితంగా1250 కోళ్లను పంచిన జెకే ట్రస్ట్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మకర సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జెకే ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పేద ప్రజలకు 1250 కోళ్లను, సంక్రాంతి పండగ సంబంధించిన నిత్యవసర వస్తువులను, అందించినట్లు జెకె ట్రస్ట్ అధినేత,మాజీ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు,మాజీ ఏఎంసి చైర్మన్ వి.నరసింహచారి తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఎల్లవేళల జెకె ట్రస్ట్ సేవలు అందుబాటులో ఉంటాయని, జెకె ట్రస్ట్" మానవసేవే మాధవసేవ"గా పనిచేస్తుందని పేర్కొన్నారు.

## ఘనంగా పెర్కివిడ్‌లో సంక్రాంతి సంబరాలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పెరికి విడ్ గ్రామ పంచాయతీలోని సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలో, మహిళలకు ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యపల్ రెడ్డి, ధన్ పా ల్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



**కోస్గిమేజర్ న్యూస్:** సంక్రాంతి సంబరాలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మూడు రోజులపాటు కొనసాగిన సంక్రాంతి వేడుకలలో భోగి, మకర సంక్రాంతి, కనుమలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి రోజు మహిళలు ఇళ్ల ముంగిట అందమైన రంగవల్లులతో అలంకరించారు. చిన్న పెద్ద తేడాలు లేకుండా గాలి పాటలను ఎగురవేసి పండగ వేళ అందంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. మకర సంక్రాంతి పండుగ సందర్భంగా మండల బీజేపీ ఆధ్వర్యంలో పతంగుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి సాయిగౌడ్ కు 1500 నగదు తోపాటు షీల్డ్,రెండవ బహుమతి శ్రీనివాస్‌కు 1000 నగదు తోపాటు షీల్డ్,మూడవ బహుమతి గౌతమ్ గౌడ్‌కు 500 నగదు తోపాటు షీల్డ్ లను అందించి నట్లు మండల బీజేపీ అధ్యక్షుడు పాలెం ప్రశాంత్ తెలిపారు.

## ఎంబిబిఎస్ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ గ్రామానికి చెందిన ఎంబిబిఎస్ మూడవ సంవత్సరం చదువుతున్న సుష్మిత అనే విద్యార్థినికి తన వంతు సహాయంగా 10000/- రూపాయలను బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ రెడ్డి విద్యార్థిని తండ్రి రామాంజనేయులు కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని ఉన్నత విద్యకు తన వంతు సహాయం అందించానని, ఆమె వైద్య రంగంలో ఉన్నత స్థితిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు కురుమూర్తి, చక్రి, రవి, నారాయణ, సుధాకర్, చరణ్ దాస్ పాల్గొన్నారు

## హేమ్ల నాయక్ తండాలో క్రికెట్ టోర్నమెంట్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** సింగమ్మగూడ తాండ గ్రామపంచాయతీ లోని హేమ్ల నాయక్ తాండ లో హతీరామ్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ కి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాఘవేందర్ నాయక్ మొదటి బహుమతి అందజేశారు. రెండవ బహుమతి శ్రీనివాస్ నాయక్ అందజేశారు. అలాగే షీల్డ్ బహుమతి నారాయణ నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సభావత్ నార్య నాయక్, గోపాల్ నాయక్, బాలు నాయక్, గోవింద్ నాయక్, చింటూ నాయక్, భీమ్లా నాయక్, వాల్య నాయక్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అత్యధిక విధులు తీసుకువచ్చి చిట్యాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వనపర్తి మండలం చిట్యాల గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల విజేతలకు మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొదటి, రెండవ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కోసం అనేక చర్యలు చేపట్టిందని క్రీడలతో దేహదారుఢ్యం లభించడంతోపాటు వ్యక్తిగత దేశ ప్రగతి నలుమూలల చాటవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు చిట్యాల గ్రామ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని నాయకులు కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆయన సూచించారు గ్రామ నాయకులు రఘుపతిరావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రైతుల కన్నీరు తీర్చనున్న సంపత్ కుమార్



**- ఆర్డీఎస్‌కు నీరు వదిలించడంలో మంత్రుల పాత్ర ఆమోగం**

**- రైతులు ఇబ్బందులు కలగకుండా నీటిని వాడుకోండి**

**- మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ చత్తీస్గడ్ ఇన్చార్జి సంపత్ కుమార్**

**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** ఆడియోస్ కింద ఉన్న పంట పొలాలలో వేసిన పంటలను రైతులు ఆర్డీఎస్ ద్వారా నీటిని వాడుకొని తమ పంటలను కాపాడుకోవాలని ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే చతిస్గడ్ ఇన్చార్జి ,ఏ ఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు ,ఆదేశాలతో కె సీ కెనాల్కు పెట్టిన 2.5 ఇండెంట్ నీరు శుక్ర, శని ,వారాలు తుమ్మిల లిఫ్ట్ ద్వారా రైతులకు నీరు అందుతుందని తెలిపారు. ఇద్దరు మంత్రులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఈ ఎన్ సి అధికారులతో మాట్లాడించి ఆర్డీఎస్ కు నీటిని విడుదల చేయించడంలో ఎంతో ముఖ్యపాత్ర పోషించిన సంపత్ కుమార్ ను రైతులు అభినందించారు. ఒకవైపు ఆర్డీఎస్ కు నీరు రావని పంటలు ఎండిపోయి రైతులు పెద్ద ఎత్తున నష్టపోవాల్సి వస్తుందన్న భయంతో ఉన్న రైతులకు ఒక పెద్ద దిక్కుగా ఉండి రైతుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహన ఉండి రైతులకు ఎలాంటి నష్టం అన్యాయం జరగకుండా కేసీ కెనాల్ నుండి ఆర్డీఎస్ కు నీటిని విడుదల చేయించాలని దృఢ సంకల్పం పట్టుదల తో 2.5 ఇండెంట్ పెట్టించి కేసీ కెనాల్ నుండి ఆర్డీఎస్ కు నీటిని వదిలించి రైతుల వైపు రైతులకు న్యాయం జరిగే విధంగా ఉన్న సంపత్ కుమార్ రైతుల గుండెలలో నిలిచిపోయాడని రైతులు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. తెలంగాణ సరిహద్దు అయిన ఐజ మండలం సిందనూరు గ్రామం వద్ద ఆర్డిఎస్ డి-12 వద్ద బుధవారం నాలుగు అడుగుల పైనే మీరు పారుతున్న యాసంగి సాగునీరు సాయంత్రానికి డి 20 ఉప్పల వరకు చేరా అవకాశం ఉందని అధికారులు తెలిపారు. శుక్ర శని వారంలోపు తుమ్మెల లిఫ్ట్ ద్వారా రైతులకు నీరు అందే అవకాశం ఉన్నదని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

## దేవాలయాలోనే మానసిక ప్రశాంతత : రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** దేవాలయాలోనే మానసిక ప్రశాంతత ఉంటుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాంద్ర గ్రామంలో ఇదమ్మ మాందాతల జాతర ఘనంగా నిర్వహించారు, సాయంత్రం రథోత్సవ కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది, ఈ సందర్భంగా ఈదమ్మ మాందాతల దేవతలను గ్రామస్తులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే గ్రామ దేవతల పండుగలను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు, ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తున్న ఇదమ్మ మాంధాతల జాతర ఊరంతా ఒక పండగ వాతావరణం లో ఉంటుందన్నారు, అదేవిధంగా బుధవారం సాయంత్రం బండ్లు తిరిగే కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జయసింహారెడ్డి, గోలి సురేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, పాండు, కిష్టయ్య, మాడుగుల వెంకటయ్య, కాయితి కొండల్ రెడ్డి, కాయితి శ్రీనివాస్ రెడ్డి, ఎగిరిశెట్టి హనుమంతు, ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## చందాపూర్‌లో ముగ్గుల పోటీలు మరియు ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వనపర్తి మండలంలోని చందాపూర్ గ్రామంలో ఆవుల చంద్రశేఖర్ వనపర్తి మండల మరియు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తూ ఉన్నటువంటి ముగ్గుల పోటీ కార్యక్రమం మరియు అదే విధంగా నూతనంగా శ్రీకారం చుట్టిన 2019 సంవత్సరం నుండి గ్రామంలో నేటి వరకు వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతి యువకులకు సన్మాన కార్యక్రమం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఏర్పాటు చేశారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో దాదాపుగా 35 మంది యువతులు పాల్గొని ముగ్గులు వేయడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి కింద 6,000/-, రెండో బహుమతి కింద 4,000/-, మూడో బహుమతి కింద 3,000/-, నాలుగో బహుమతి కింద 2,000/-, ఐదో బహుమతి కింద1,000/-, మరియు కన్సోలేషన్, స్పెషల్ బహుమతులు, పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి ఇచ్చి శాలువా మెమొంటోతో సత్కరించడం జరిగింది. దీనిలో భాగంగా గ్రామంలో దాదాపుగా 19 మంది 2019 నుంచి నేటి వరకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ప్రతి ఒక్కరికి శాలువాతో సన్మానించి మేమెంటో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆవుల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎంతో కాలం కష్టపడి అటు తల్లిదండ్రులకు ఇటు గ్రామానికి పేరు తెచ్చి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిన ఉద్యోగస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు శంకర్ గౌడ్ గారు , రాములు గారు, చంద్రశేఖర్ గారు, చందాపూర్ గ్రామ ప్రధానోపాధ్యాయులు శంకరయ్య గారు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి గారు, సుజిత్,కుర్మయ్య, రాజు గ్రామస్తులు ఉద్యోగం పొందిన సన్మాన గ్రహీతలు, గ్రామ యువతులు పెద్దలు, వివిధ రకాల ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఆవుల చంద్రశేఖర్ వనపర్తి మండల %డ% పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ని గ్రామ యువకులు పెద్దలు సన్మానించి అభినందించారు.

## నిడిజింత గ్రామంలో ఛత్రపతి శివాజీ టిం విజయం

**- బహుమతులు అందజేసిన మాజీ సర్పంచ్ రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి విజయ్ కుమార్**





**మద్దూరు మేజర్న్యూస్:** జాతీయ యువజన దినోత్సవం తోపాటు సంక్రాంతి సందర్భంగా ఐపీఎల్ తరహాలో నిడ్జింత గ్రామంలో వేలం వేసి నిర్వహించరు నిడ్జింత ప్రీమియర్ లీగ్ - సీజన్ 3 ఎన్‌పీఎల్ 3 ఫైనల్ మ్యాచ్ బుధవారంజరిగింది. ఈ మ్యాచ్‌లో ఛత్రపతి శివాజి టీం సనాతన ధర్మ టీం పై గెలుపొంది ఎన్‌పీఎల్ సిజన్ 3 ఛాంపియన్స్‌గా గెలుపొందారు. ఈ టోర్నమెంట్‌లో బహుమతులను రాజశేఖర్ రెడ్డి అదేవిధంగా క్రికెట్ కిట్ ను శ్రీనివాస్ రెడ్డి రన్నర్ ప్రైజ్ మనీ 5000ను కొత్తూరు సూర్య ప్రకాష్ రెడ్డి విన్నర్ ప్రైజ్ మనీ 10000ను విజయ్ కుమార్ అందించి క్రీడాకారులకు ఆర్గనైజర్స్ అయినటువంటి మాటూరు బాలకృష్ణ గౌడ్, కొల్లంపల్లి నరేందర్ రెడ్డి లకు అభినందనలను తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
గురువారం
16 జనవరి 2025

## ప్రతి నిరుపేదని ఆదుకోవడమే నా లక్ష్యం

### - కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముదిరాజ్ రమేష్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** గ్రామ గ్రామా ల్లో ఉన్న నిరుపేదలకు ఏ సమస్య వచ్చినా ఆదుకోవడానికి తమ వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు ముదిరాజ్ రమేష్ తెలిపారు. మండలంలో ఉన్న పెరికివిడ్ గ్రామపంచాయతీ లోని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక వసతులు అందించి ఆదుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, ధన్ పల్ రెడ్డి, పెర్కివిడ్ శ్రీను పాల్గొన్నారు.

## కందేన్‌పల్లిలో క్రికెట్ టౌర్న మెంటు

### -ప్రైజేస్ అందించిన మాజీ ఎంపిటిసి అంజి



**దామరగిద్ధ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కందేన్ పల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా 13వ తేదీ నుండి మూడు రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్ పోటీలను మాజీ ఎంపీటీసీ అంజి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది విజేతలకు మొదటి బహుమతి కెప్టెన్ నవీన్ కుమార్ టీం అదేవిధంగా రెండవ బహుమతి నగేష్ గౌడ్ టీం బహుమతులు అందించి వారిని అభినందించారు కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు క్రీడల్లో పాల్గొన్నారు

## మలాల రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్‌ను సన్మాంచిన యువకులు



**.దామరగిద్ద మేజర్ న్యూస్:** జాతీయ మలాల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ను మండల యువకులు పుట్టి అంజి శ్రావణ్ వ్యవసాయ విస్తరణ అధికారి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు సెలెట్ నరేష్ అదేవిధంగా గ్రామ యువకులు శాలువాతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు

## స్పెషల్ బస్సు పేరిట నార్మల్ బస్సులో టికెట్ తీస్తే ఆర్టీసీ అధికారులు జాగ్రత

### -రఘువీర్ యాదవ్ అడ్వకేట్ ఆర్టీసీ అధికారులకు హెచ్చరిక



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హిందూ పండుగలకు ప్రయాణికుల కోసం వేసిన స్పెషల్ బస్సులలో మామూలు టికెట్ కన్నా మూడింతలు టికెట్ ధరలు పెంచి ప్రయాణికుల పైన భారం మోపి అక్రమంగా వసూలు చేస్తున్నారని అదే అదునుగా చూసుకొని ఆర్టీసీ అధికారులు నార్మల్ బస్సుల్లో కూడా స్పెషల్‌బస్సు టికెట్ తీస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని న్యాయవాది రఘువీర్ యాదవ్ ఆర్టీసీ అధికారులకు బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. అలాంటి పొరపాటు ఆర్టీసీ అధికారులు చేస్తే వారిని వదిలి పెట్టే ప్రసక్తి లేదని అవసరమైతే కోర్టు మెట్లు ఎక్కడం తప్పదని కావున ఆర్టీసీ అధికారులు అలాంటి తప్పు చేయకుండా ప్రయాణికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. జిల్లాలో ఏ బస్సు డిపో నుండి నడిచే బస్సులలో పొరపాట్లు జరుగుతే ఆర్టీసీ అధికారులపై ఉపేక్షించేదిలేదని మా దృష్టికి వస్తే తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.

## పేకాట రాయలను పట్టుకున్న పోలీసులు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని మాన్దొడ్డి గ్రామా సమీపంలో పేకాట స్థావరాలపై రాజోలి పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారని రాజోలి ఎస్ఐ జగదీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రాజోలి మండల పరిధిలోని గ్రామంలో పేకాట ఆడుతున్న 8 మందిలో ఇద్దర్నీ పట్టుకోవడం జరిగిందని మిగతా ఆరుగురు వ్యక్తులు పరారయ్యారని పట్టుబడిన వారి నుండి 6100 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు.

# కేపీఎల్‌లో రాంసింగ్ నాయక్ తాండ ఘన విజయం

### -హోరా హోరీగా తలబడిన రాంసింగ్ నాయక్ తాండ కోళ్లగుట్ట తాండ జట్లు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కోళ్లగుట్ట తాండ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వద్యవత్ భాస్కర్ నాయక్ తన తమ్ముడైన కీర్తిశేషులు వద్యవత్ లక్ష్మణ్ నాయక్ స్మారకార్థం నిర్వహించిన కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఈనెల10వ,తేదీ నుండి14వ,తేదీ వరకు నాలుగు రోజులుగా 30 క్రికెట్ టీములు పాల్గొనగా,ఫైనల్లో రాంసింగ్ నాయక్ తాండ,కోళ్లగుట్టతాండ టీములు హోరా హోరీగా ఆడి చివరగా రాంసింగ్ నాయక్ తాండ జట్టు మొదటి స్థానంలో, కోళ్లగుట్ట తాండ రెండో స్థానంలో నిలిచింది.క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సభకు నవాబుపేట్ ఎస్ఐ విక్రమ్,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ లు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేసినారు. నవాబుపేట్ ఎస్ఐ విక్రమ్ మాట్లాడుతూ యువత క్రీడలతోపాటు జీవితంలో తమ కాళ్ళపై తాము నిలబడే ఆటను ఎంచుకొని ఉద్యోగంలో స్థిరపడాలని అన్నారు.యువత సమాజంలో చెడు వ్యసనాలకు పోకుండా గ్రామానికి స్ఫూర్తిగా ఉండాలని అన్నారు. కీర్తిశేషులు లక్ష్మణ్ నాయక్ జ్ఞాపకార్థం వారి సోదరుడు భాస్కర్ నాయక్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు.లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ మాట్లాడుతూ ఒకప్పుడు లంబాడి తండాలలో ఎంతోమంది యువత విద్యకు దూరంగా ఉండేవారని,భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుల వల్ల,రిజర్వేషన్ వల్ల ప్రతి లంబాడి తండాలో ప్రతి విద్యార్థి పైచదువులు చదివి ఉన్నత స్థానంలో నిలుస్తున్నారని అన్నారు. విద్య ద్వారానే మన తలరాతలు మారుతాయని అన్నారు.ప్రథమ స్థానములో నిలిచిన రాంసింగ్ నాయక్ తాండ జట్టుకు12,500 నగదుతో పాటు టోపీని అందించడం జరిగింది.రెండవ బహుమతి కోల్లగుట్ట తండా జట్టుకు6,500 నగదుతో పాటు ట్రోఫీని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కేతావత్ భాస్కర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొల్లూరు ఖాజా మైనోద్దీన్,అమ్మాపూర్ మాజీ నరసింహులు గురుకుంట రాజశేఖర్,పోమాల నరేష్,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు వద్యవత్ తులసి రామ్ నాయక్,మండల అధ్యక్షులు మూడవత్ సంతోష్ నాయక్,ప్రధాన కార్యదర్శి మంగేష్ నాయక్ మహమ్మద్ కేతావత్ గోపాల్ నాయక్,దేశ్యా నాయక్,ప్రకాష్ నాయక్,అంతయ్య,బి.జంగయ్య,గౌరయ్య,వివిధ పార్టీల నాయకులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, యువత, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి : సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి,ఆంజనేయులు




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి లో జరగనున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి, ఆంజనేయులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయం వద్ద మహాసభల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభల సందర్భంగా సిద్దిపేటలో మొదటి రోజు ప్రజాప్రదర్శన భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపట్టిన ప్రజా ఉద్యమాలు సాధించిన విజయాలపై మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ పై నిర్ణయం తీసుకుంటారన్నారు, మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ బివి, రాఘవులు హాజరైతారని అన్నారు. మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి. ఆంజనేయులు, రంగారెడ్డి జిల్లా నాయకులు కానుగుల వెంకటయ్య, పార్టీ నాయకులు బోల్లె జగన్, లక్పతి, బక్కయ్య, మహేష్ తదితరులు ఉన్నారు.

## రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం - బిఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని జోగులాంబ గద్వాల జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. మహనీయుల సిద్ధాంతంను భవిష్యత్ తరాలకు ఇవ్వాలని అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన కళ్యాణ్ దివస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. బైక్ ర్యాలీ వైఎస్ఆర్ చౌరస్తా నుండి డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు సాగిందన్నారు. ర్యాలీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ప్రారంభించారు. అంబెద్కర్ విగ్రహం దగ్గరకు చేరుకున్న అనంతరం అంబెద్కర్ విగ్రహంకు పులామల వేసి నివాళి అర్పించారు. జన కళ్యాణ్ దివస్ (బిఎస్పీ చీఫ్ బెహన్ మాయావతి జన్మదినం) సందర్బంగా కేక్ కట్ చేసి అనంతరం స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మణి కుమార్, ప్రధాన కార్యదర్శి రేపల్లె రాజు,జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్, గద్వాల నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సవారన్న, అలంపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజు,మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి రామ్ పోగు నరేష్ కుమార్, ఆకేపోగు లక్ష్మన్న, ఆకేపోగు భాస్కర్, కాశపోగు నాగరాజు, ఎస్, ఉపేందర్, దేవన్న, శాంతి రాజు, ఎర్రన్న, జయరాం, తీమోతి, జమ్మన్న, చరణ్,ఆకేపోగు సురేష్, ఆకేపోగు నగేష్, రాఘవేందర్, రాముడు, ఇతరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుని ఔదార్యం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి జనంపల్లి దుష్యంత్ రెడ్డిలను స్ఫూర్తిగా తీసుకొని పోమాల్ గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొందుటి నరేష్ పో మాల్ గ్రామంలో"సంక్రాంతి ముగ్గుల పోటీలు"వాలీబాల్ పోటీలు"నిర్వహించి విజేతలకు నగదు బహుమతిని అందించి తన ఔన్నత్యాన్ని చాటుకున్నాడు,ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందించటానికి ముఖ్య అతిథిగా మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం హాజరైనారు,ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ హరలింగం మాట్లాడుతూ సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఇలాంటి హోల్లాద కరమైన పోటీలు నిర్వహించినందుకు కొందుటి నరేష్ ను అభినందిస్తూ, గ్రామాలలో పండగల సందర్భంగా క్రీడా పోటీలు గాని ముగ్గుల పోటీలు గాని నిర్వహించడం వలన మన గ్రామం అంతా ఒక్కటే అనే ఐక్యమత్యం పెరుగుతుందని,ఇలాంటి స్ఫూర్తిదాయక పోటీల వల్ల భావితరాలకు మార్గదర్శకంగా ఉంటుందని, ప్రతి వ్యక్తి లోపల ఉన్నటువంటి కళా నైపుణ్యాలను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని,ఈ పోటీలలో పాల్గొన్న పోమాల్ సోదరీమణులందరూ చక్కటి ప్రతిభ కనబరిచారని,బహుమతులు వచ్చిన వారే గొప్పని కాదని, పోటీల్లో పాల్గొన్న వారందరూ గొప్పవారేని పేర్కొన్నారు,సంక్రాంతి ముగ్గుల పోటీలలో 1వ, బహుమతి బుడ్డోళ్ల దీపిక,2వ,బహుమతి గొడుగు నర్సమ్మ,3వ,బహుమతి కోత్తోళ్ల శ్రద్ధ,4వ,పిడుగు స్వాతి, 5వ,ఇట్యాల నవనీత,6వ,ఉషమ్మగారి ఉమామహేశ్వరి లకు చైర్మన్ నగదు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పంతులు నారాయణ గౌడ్, ఇట్యాల రాంచెంద్రయ్య,మందుల నర్సయ్య, కుక్కింద రాములు, వడ్ల శ్రీను,మందుల యాదయ్య, దేవునిపల్లి కుమార్,బుడ్డోళ్ల గోపాల్,కొండన్నోళ్ల నర్సిములు, దేవునిపల్లి చెంద్రయ్య,కొండన్నోళ్ళ అంజయ్య, పిడుగు మచ్చేందర్,పిడుగు సంధ్యారాణి, పత్తేపురం యశోద, సల్కెరవి, దార రాము, ఇట్యాల కేశవులు, చింతకింది బచ్చయ్య,జాజిమొగ్గ కృష్ణయ్య, గొడుగు రామకృష్ణ ,బుడ్డొల్ల వెంకటేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేటలో సంక్రాంతి వేళ రంగురంగు ముగ్గులతో మురిసిన ముంగిల్లు





**నారాయణపేట మేజర్ న్యూస్:** సంక్రాంతి పర్వ దినాన్ని పురస్కరించుకొని గీత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో మంగళవారం సిబ్బందికి రంగవల్లిక ల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ విశ్వనాథ్ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ గీత బహుమతులను అందించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో సంక్రాంతి పండుగ వేడుకలు ప్రజలు మంగళవారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మహిళలు ఉదయం ఇళ్ల ముందు ముగ్గులు వేశారు మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా గుడి చుట్టూ ఎద్దుల బండి నితోలు కుంటూ ప్రదక్షణ చేశారు ఎమ్మెల్యే వెంట ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి టౌన్ అధ్యక్షుడు శివన్న కొంకి రమేష్ కొంకి వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## అభయ ఆంజనేయస్వామి భోగ్ బండర్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం నాగవరం తండాలో మంగళవారం నిర్వహించిన గిరిజనుల సాంప్రదాయ పండుగ అయిన భోగ్ బండార్ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు నాగవరం తాండలో సంక్రాంతి పండుగ సందర్బంగా అభయ ఆంజనేయస్వామి గుడి దగ్గర భోగ్ బండర్ కార్యక్రమనికి హాజరైన ఎమ్మెల్యే ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా జరిపిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆయన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు వార్డు కౌన్సిలర్లు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త సూగురు రామస్వామి మృతి

### - నివాళులు అర్పించిన బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీ పరిధి లోని ఆరవ వార్డు బీ ఆర్ ఎస్ సీనియర్ కార్యకర్త సుగూరు. రామస్వామి మంగళ వారం రాత్రి గుండె పోటుతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ బుధవారం మృతుని ఇంటికి వెళ్లి పార్థీవ దేహాన్నికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ పార్టీ ఒక క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను కోల్పోయిందని వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.నివాళులు అర్పించిన వారిలో కౌన్సిలర్ కంచె రవి, ముజే సర్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండలం జింకల బిడు తండా గ్రామానికి చెందిన పాతులావత్ పికిల్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి కాంట్రాక్టర్ సూర్య నాయక్ ఆ కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో కిషన్ పుల్యా లాలు పాండు వెంకటేష్, ఈశ్వర్ రవీందర్ సత్యం తదితరులున్నారు

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని బంగారమ్మ గడ్డ కాలనీ చెందిన కొంకలి కురుమయ్య మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయల పంపించగా నాయకులు అందజేశారు టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపఅధ్యక్షుడు నాగశేష్ యాదవ్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్ నాయకులు చంద్రశేఖర్ వెంకటయ్య బాలయ్య బెదిరి శాంతయ్య కొంకలి కృష్ణయ్య శ్రీశైలం వంకలు వెంకటేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు

## ప్రశాంతంగా ఉర్సు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ మున్సిపాలిటీ పరిధి లోని ఇమాంపురం గ్రామంలో ఉర్సును ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నారని ఆలంపూర్ ఏఎస్ఐ భాషా తెలిపారు. గ్రామంలో హిందూ ముస్లిం అనే తేడా లేకుండా హిమాపురం గ్రామ ప్రజలందరూ కలిసిమెలిసిగా గ్రామంలో ఉన్న హజరత్ గోకర్ సాహెబ్ దర్గాలో ఉర్సును ఘనంగా నిర్వహించారు. అని ఏఎస్ఐ తెలిపారు. అలంపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ దర్గా నిర్వాహకులకు గ్రామ ప్రజలకు ఉర్సులో కావలసిన ఏర్పాట్లను చేయించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## జూపల్లిలో ఘనంగా కాటమయ్య స్వామి బోనాలు



**చారకొండ, మేజర్ న్యూస్:** మండ లంలోని జూపల్లిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగ ళవారం కాటమ య్య స్వామి బోనాలను ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు బోనం కుండలను ఆలంకరించి నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా గ్రామ దేవతలను దర్శించుకొన్నారు. కాటమయ్య స్వామి ఆలయానికి చేరుకొన్నారు. స్వామి వారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులను చెల్లించుకొన్నారు. డప్పు చపుళ్లకు మహిళలు పునకాలు ఊగారు. అందరు ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో బావుండాలని పంటలు బాగా పండాలని కాటమయ్య స్వామికి ముక్కులు చెల్లించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు సత్తూరి దశరదంగౌడ్, ఉపాధ్యక్షుడు అక్కి హుసేన్ గౌడ్, సంఘం సభ్యులు, మహిళలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షలో 2 వ ర్యాంకు సాధించిన విద్యార్థిని అభినందించిన గ్రామస్తులు



**మద్దూరు మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయిలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షలో ఉమ్మడి మద్దూరు మండలం భూనీడ్ గ్రామానికి చెందిన నిరటి పవన్ 2వ ర్యాంకు సాధించారు. విద్యార్థి ప్రతిభను గుర్తించి గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి ప్రోత్సాహకంగా 2000 రూపాయలు అదేవిధంగా పీ ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ టీచర్ 500 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు

## కోటకొండను మండల కేంద్రం చేయాలి : టిడిపి డిమాండ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** అన్ని అర్హతలు ఉన్న నారాయణపేట మండలంలోని కోటకొండను వెంటనే మండలంగా ప్రకటించాలని టిడిపి సీనియర్ నాయకులు కే.ఒంప్రకాష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ ప్రాంతం ప్రజలు అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు.ప్రజల డిమాండ్ ను గుర్తించి ఎన్నికల్లో పోటీ చేసిన ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి,సిఎం.రేవంత్ రెడ్డి బహిరంగ సభలో కోట కొండను మండలం చేస్తామని బహిరంగంగా హామీ ఇచ్చా రనీ అన్నారు.కానీ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచపో యిందనీ మండలం ఉసు ఎత్తడం లేదని విమర్శించా రు.ఇప్పటికైనా కోట కొండను మండలం గా ఏర్పాటు చేసి మాట నిలుపకోవాలాని డిమాండ్ చేశారు.లేకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడతామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెంటయ్య,భీమన్న,గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## కోట మైసమ్మ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామంలో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు నిర్వహిస్తున్న కోట మైసమ్మ బోనాల పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు గ్రామంలో పూర్వకాలం నుంచి ఎంతో ప్రాశస్తం కలిగిన కోట మైసమ్మకు ప్రత్యేక పూజలు చేస్తే కోరిన కోరికలు నెరవేరుతాయనిగ్రామస్తుల నమ్మకం అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తారు అంతేగాక ప్రతి సంక్రాంతి పండుగ సందర్భంగా ఎద్దుల బండ్లతో అమ్మవారి ఆలయ చుట్టూ ప్రదర్శన చేశారు. గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ కౌన్సిల్ సభ్యునిగా బాబు గౌడ్ ఎన్నిక



**మదనపురం మేజర్ న్యూస్ :** తిరుమలయ పల్లి గ్రామానికి చెందిన బాబు గౌడ్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికయ్యారు కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్త బాబు గౌడ్ అని కొనియాడారు. వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి మదనపురం మండల భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు కృష్ణ యాదవ్ యువ నాయకులు మండల నాయకుల ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. మాధవ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ వనపర్తి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా అవకాశం ఇచ్చిన అధిష్టానం పార్టీ కోసం నిరంతరం తరం పని చేసే కార్యకర్తలకు అండగా ఉంటుంది భారతీయ జనతా పార్టీ కష్టపడ్డ కార్యకర్తలు ఎక్కడ ఉన్న అధిష్టానం పిలిచి మరి పదవి ఇస్తుంది అనడానికి ఇదే ఉదాహరణ ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంస్కృతికి ప్రతీక రంగవల్లి

### విజేతలకు బహుమతులు అందజేసిన నందు నామాజీ



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** హైందవ జాతి సంస్కృతికి ప్రతీక రంగవల్లులు అని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామానీఅన్నారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో సంక్రాంతిని పురస్కరించుకుని ఎస్ ఎస్ కే.సమాజ్ దూల్ పేట ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను పాటించి భావి తరాలకు అందించాలని కోరారు.ఈ ముగ్గుల పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి సుష్మా మాండ్రే,రెండవ బహుమతి బిందు కమల పూర్, తృతీయ బహుమతి వన్మాయి లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నారాయణరావు నగరి,మాజీ అధ్యక్షుడు నారాయణరావు కాంజి,మహిళా అధ్యక్షురాలు రెనుకాబాయి ఇతర పెద్దలు పాల్గొన్నారు.

## చివరి దశలో కొనసాగుతున్న యాసంగి వరినాట్లు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడంతో అడ్డాకుల మండల పరిధిలోని 17 గ్రామాలు, మరో రెండు అనుబంధ గ్రామాలలో రైతులు యాసంగి వరి నాట్లను డిసెంబర్ చివరి తేదీల నుండి జనవరి 15 తారీకు వరకు దాదాపు 95% వరకు వరినాట్లను పూర్తి చేశారు. మండలంలో ఉన్న పెద్ద చెరువులు కుంటలు అన్నీ నిండాయి. చెక్ డాం లలో నీళ్ళు నిల్వ ఉండడంతో భూగర్భ జలాలు పెరిగి బోర్లు పూర్తి సామర్థ్యంతో రైతులకు నీటిని అందించడంతో రికార్డ్ స్థాయిలో వరి నాట్లు వేస్తున్నారు. ఒకప్పుడు బోర్ల కింద మాత్రమే వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మకమైన చర్యల ద్వారా అటు కే ఎల్ ఐ నీటి ద్వారా, గొలుసుకట్టు కాలువల ద్వారా చెరువులను నింపడంతో మండలంలో ఎక్కడ చూసినా వరి నాట్ల సందడే కనిపిస్తుంది. వ్యవసాయ పనులు మొదలు పెట్టడంతో మహిళా కూలీల కొరత తీవ్రంగా రైతులను వేధించింది. బీహార్ పురుష కూలీలు కూడా వరి నాట్లను వేశారు. గ్రామాలలో ఎక్కడ చూసినా సందడి నెలకొన్నది. అడ్డాకుల పెద్ద చెరువు,కుమ్మరి కుంట, పోతులకుంట, గాల పాపని కుంట, కేశన్న కుంట సిల్లోని కుంట, వెంకటేషుని కుంట క్రింద దాదాపుగా 600 ఎకరాల పైగా వరిని నాటారు. అదేవిధంగా మండల పరిధిలోని గ్రామాలలో 3,500 ఎకరాలలో వరి 52 ఎకరాలలో వేరుశనగ 20 ఎకరాలలో రాగి, ఇతర పంటలను వేశారని మండల వ్యవసాయ అధికారి బ్యాల తెలిపారు. మరో పది రోజులలో పూర్తిస్థాయిలో వరి నాట్లు ముగుస్తాయి.

## వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** తనకు అండగా ఉంటూ మొదటి నుండి తన వెంట నడిచిన వీరయ్యపల్లి గ్రామస్తులను ఏప్పటికీ మరచిపోనని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పెద్దమందడి మండలం వీరాయపల్లి గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వెంకటేశ్వర స్వామి ఉత్సవాల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు ఈ ఉత్సవాలలో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్యన ఘనంగా స్వాగతం పలికారు ప్రత్యేక పూజలు అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాలు పూలమాలలతో సన్మానించుకున్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు





**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలోని అన్నారం గ్రామంలో మంగళవారం శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు సంక్రాంతి పండుగ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కెవిఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకొని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ కోరిక మేరకు ఆలయం వద్దకు రోడ్డు భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణానికి సహకరిస్తానని అన్నారు. అనంతరం ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఎడ్ల బండ్ల ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో మెరుగు రంగారెడ్డి మేరెడ్డి కృష్ణారెడ్డి సుదర్శన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మెరుగు నారాయణ రెడ్డి సత్యనారాయణ ఆలయ కమిటీ చైర్మన్ నారిమల్ల భాస్కర్ వైస్ చైర్మన్ చిన్న చెన్నయ్య మాజీ చైర్మన్ గోపాల్ పద్మయ్య వెంకట స్వామి కేశవులు ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ అండర్ 17 హ్యాండ్ బాల్ ఛాంపియన్ తెలంగాణ బాల బాలికల జట్టు

**- బాలుర ద్వితీయ తృతీయ స్థానంలో ఆంధ్ర, యూపీ. - బాలికల ద్వితీయ తృతీయ స్థానంలో రాజస్థాన్, హర్యానా.**
**- గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి - టీ.ఎస్.ఎం.ఎఫ్.సి చైర్మన్ ఉబేద్ ఉల్లా కొత్వార్**







**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో నిర్వహించిన 68వ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ బాల బాలికల ఛాంపించి పోటీలలో మొదటి స్థానానికి తెలంగాణ బాలుర జట్టు ఆంధ్ర జట్టుపై 18-09 స్కోరుతో ఘనవిజయం సాధించి బాలుర విభాగంలో చాంపినీలుగా తెలంగాణ బాలుర జట్టు నిలిచింది. అదేవిధంగా తెలంగాణ బాలికల జట్టు రాజస్థాన్ జట్టుపై జరిగిన హెూరాహెూరీ మ్యాచ్లో 12-07 స్కోర్ తో రాజస్థాన్ బాలికల జట్టుపై విజయం సాధించి జాతీయ స్థాయి టోర్నీలో ఛాంపియన్లుగా నిలిచారు. బాలుర విభాగంలో ద్వితీయ స్థానంలో ఆంధ్రప్రదేశ్, తృతీయ స్థానంలో యూపీ జట్టు నిలిచాయి. బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో రాజస్థాన్, త్రీ తీయ స్థానంలో హర్యానా జట్లు నిలిచాయి.

**విజేతలకు బహుమతులు అందించిన టీ.ఎస్.ఎం.ఎఫ్.సి చైర్మన్ ఉబేద్ పుల్ల కొత్వాల్...** ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేద్ ఉల్లా కొత్వాల్, మహబూబ్ నగర్ ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు అడ్వకేట్ ఎన్.పీ వెంకటేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని ఉబేద్ ఉల్లా కోత్వాలు మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్రంలో అతి త్వరలో క్రీడా యూనివర్సిటీని ప్రారంభించబోతున్నానని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి జిల్లాకు క్రీడాకారులు రావడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణ లో క్రీడలకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం మహబూబ్ నగర్ జిల్లా ఎస్.జి.ఎఫ్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ శారదాబాయి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 68వ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎలాంటి ఆటంకం లేకుండా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులకు వసతులు భోజనాల ఏర్పాట్లు విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. అదేవిధంగా మహబూబ్ నగర్ హ్యాండ్ బాల్ సంఘం సభ్యుల, వ్యాయామ ఉపాధ్యాయుల, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారుల సహాయ సహకారాలతో ఇంత పెద్ద ఎత్తున టోర్నీని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టూ టౌన్ సిఐ ఎజాసోద్దీన్, కౌన్సిలర్లు, మహబూబ్ నగర్ హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు రజినీకాంత్ రెడ్డి, మహమ్మద్ జియా ఉద్దీన్, వ్యామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చాటబుల్ ట్రస్ట్ అధినేత, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు, అదేవిధంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు, అనాథ పిల్లలకు ఆహారాన్ని అందజేశారు, ఉప్పల వెంకటేష్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు పట్టణంలో నిర్వహించారు, పేద ప్రజల కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల వెంకటేష్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు, నియోజవర్గంలోని ప్రజలకు ఏ ఆపద వచ్చిన తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తూ ఆదుకుంటున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుమ్మకొండ రాజు, కౌన్సిలర్ నూనె యాదమ్మ శ్రీను, బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరేందర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ, తాళ్ల సురేష్ గౌడ్, నాగరాజు యాదయ్య ,సిద్ధగోని రమేష్ గౌడ్ ,మాజీ సర్పంచులు కృష్ణయ్య, మేకల శ్రీనివాసులు, కాజా, రమేష్, దేవయ్య, శివ, కిరణ్, విష్ణు, రవి, ఆంజనేయులు, అల్లుడు కృష్ణ, పురుషోత్తం, శ్రీశైలం యాదవ్, పాండు తదితరులు ఉన్నారు.

## ఏదుట్లలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారుల కోసం అత్యధిక నిధులు కేటాయిస్తుందని విద్యార్థులు.. యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించి జాతీయస్థాయి గుర్తింపు పొందాలని తల్లిదండ్రులను గౌరవిస్తూనే జన్మనిచ్చిన సొంతూరుకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి యువతకు పిలుపునిచ్చారు క్రీడలతో ప్రతి ఒక్కరు ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చు అని యువకులు ఉన్నత విద్యతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి రాణించాలని మంగళవారం గోపాల్ పేట మండలం ఏదుట్ల గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల కార్యక్రమంలో పాల్గొని ఆయన యువకులతో కలిసి వాలిబాల్ ఆడారు. వాలీబాల్ క్రీడాకారులు గోపాల్పేట రేవల్లి మండలాల నాయకులు ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

www.suryaa.com

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757